క్లుప్తంగా

విద్యార్థుల కెరీర్‌పై అవగాహన



రాజుపాలెం : మండల కేంద్రంలోని పథ సేవా సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులైన వారి కెరీర్ పై మంగళవారం ప్రత్యేక అవగాహన కల్పించారు. రిటైర్డ్ కలెక్టర్ ఆర్ సుబ్బారావు కోర్సుల ఎంపికపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఎన్ని అవరోధాలెదురైనా అనుకున్న లక్ష్యం వైపు అకుంఠిత దీక్షతో అడుగు వేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు ఆనంద్ కుమార్, జి.శ్యామ్‌కుమార్, సే వీరయ్య, సంస్థ ప్రతినిధులు టి.యోహాన్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతలతోనే మన్ననలు

జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డా.రవి



ముప్పాళ్ళ: విధుల పట్ల బాధ్యతగా పనిచేస్తేనే సమాజం నుంచి మన్ననలు లభిస్తాయని పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.రవి అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో సామాజిక ఆరోగ్య అధికారి (సీహెచ్ ఓ) పి.ఆంజనేయులు ఉద్యోగ విరమణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డీఎమ్‌హెచ్‌ఓ రవి మాట్లాడుతూ ఉద్యోగులు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ఆంజనేయులు దంపతులను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ డా.హనుమకుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి గీతాంజలి, డీఎమ్‌ఓ రవీంద్ర రత్నాకర్, పీహెచ్‌సీ వైద్యులు పీ.రమాదేవి,, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల సేవలో సీజీజీబీ

చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి



సత్తెనపల్లి: చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్(సీజీజీబీ) సత్తెనపల్లి శాఖ రూ.135 కోట్ల వ్యాపారంతో సత్తెనపల్లి ఖాతాదారులకు అన్ని రకాలైన బ్యాంకింగ్ సదుపాయాలను కల్పిస్తోందని చైర్మన్ కె.ప్రమోద్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోని చిన్న మసీదు సెంటర్లో నూతన భవనంలో బ్యాంకును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చైతన్య గోదావరి బ్యాంకు డిపాజిట్లపై అధిక వడ్డీ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట ప్రాంతీయ మేనేజర్ పర్ల శ్రీనివాస్, సత్తెనపల్లి బ్రాంచ్ మేనేజర్ ఏవీ చంద్రశేఖర్, బి శ్రీనివాసరావు, సువర్ణ రాజు, ఆంజనేయులు, రామ బ్రహ్మం, విజయ్ కుమార్, సిబ్బంది, ఖాతా దారులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ నేరం



సత్తెనపల్లి: లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని , అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి ఆర్డీఓ వి. మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళ వారం జరిగిన సమావేశంలో తహసీల్దార్ సీహెచ్ ఉష, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, డివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మ సింగ్ శాస్త్రి, కమిటీ సభ్యులు డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రేమ, యన్.జి.ఓ సంస్థల ప్రతినిధులు బెల్లంకొండ. నాగసాయి ప్రసాద్, పుట్టి సాంబశివరావు,తదితరులు ఉన్నారు.

టీడీపీ కార్యక్రమంలో వలంటీర్



బెల్లంకొండ: మండలంలోని వన్నాయపాలేనికి చెందిన గ్రామ వలంటీర్ మేకల శ్రీనివాసరావు టీడీపీ చేరికల కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నాడు. గ్రామ సచివాలయ పరిధిలో శ్రీనివాసరావు వలంటీర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసరావు టీడీపీ కండువా వేసుకుని ఎన్నికల నియమావళిని అతిక్రమించాడు. అతనిపై ఎన్నికల కమిషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రచారమా...విజయోత్సవ పర్వమా

- మంత్రి అంబటి, అనిల్ కుమార్ యాదవ్ ప్రచారానికి విశేష స్పందన
- హారతులు పడుతున్న మహిళలు
- అనుపాలెం, మొక్కపాడులలో అంబరాన్నంటిన ఎన్నికల ప్రచారం



అనుపాలెంలో అభివాదం చేస్తున్న సత్తెనపల్లి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి అంబటి, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్



రూపెనగుంట్లలో ప్రచార వాహనంపై పార్టీ జెండాతో ఎంపీ అభ్యర్థి అనిల్

రాజుపాలెం: ఎన్నికల ప్రచార కార్యక్రమమా... విజయోత్సవ పర్వమా అన్న రీతిలో అనుపాలెం , మొక్కపాడు గ్రామాల్లో సాగిన ప్రచారం తలపించింది. రాష్ట్ర మంత్రి, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి. రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పి. అనిల్ కుమార్ యాదవ్ కు లభించిన అపూర్వ ఆదరణ చూస్తే ఈ మాటలు అతిశయోక్తి కాదనిపించింది. పార్టీ జెండాలు చేతపట్టి జై జగన్, జై అంబటి, జై అనిల్ అన్న అంటూ నినదించిన తీరు అబ్బురపరిచింది. అనుపాలెం, మొక్కపాడులో సత్తెనపల్లి నియోజకవర్గ వై సీపీ అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌లు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆద్యంతం జైత్రయాత్రను తలపించిన ప్రచారంలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు ఎదురేగి దిష్టితీసి హారతులు పట్టారు. చర్చి, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రచార రథంపై పలు వీధుల్లో పర్యటించారు. ముఖ్యనేతల ఇళ్లకు వెళ్లి రానున్న ఎన్నికల వ్యూహాలపై వారిని సమాయత్తం చేశారు. స్థానిక నాయకులకు లక్ష్యాలను నిర్దేశించారు.

హామీలను మాఫీ చేసిన ఘనత బాబుదే : అంబటి

ఇచ్చిన హామీలను వందశాతం మాఫీ చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడికి చెల్లిందని మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేసేదే చెబుతారని, చెప్పింది చేస్తారనే నమ్మకం, విశ్వసనీయత ప్రజల్లో మెండుగా ఉందన్నారు. అందుకే నిండు ధైర్యంతో నిబ్బరంగా మళ్లీ జనంలోకి వస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు మాయమాటలు, మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

విజయంలో భాగస్వాములవ్వండి : అనిల్ కుమార్ యాదవ్

నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో నమోదయ్యే చారిత్రాత్మక విజయంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీసీ అభ్యర్థిగా నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు జగనన్న మనకు ఇచ్చిన అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయ్యండి, రాజ్యాధికారం వైపు పయనిద్దాం రండి అంటూ ప్రజలనుద్దేశించిన ఆయన పిలుపునిచ్చారు.

ఫ్యాన్ గాలి వీస్తోంది..జగన్ ప్రభుత్వం వస్తోంది

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- మూడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



చినమక్కెనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: ఫ్యాను గాలి వీస్తోంది..జగనన్న ప్రభుత్వం వస్తోందంటూ పెదకూరపాటు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వ్యాఖ్యానించారు. ఈ ఐదేళ్లలో చేసిన పురోగతిని చూడండి. మరోసారి అవకాశమిస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తానంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. పెదకూరపాడు మండలం పెదమక్కెన, లింగంగుంట్ల, పాడపాడు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఆయన ప్రచారం నిర్వహించారు. మహిళలు, వృద్ధులు,వేలాది సంఖ్యలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు స్వాగతం పలికారు. అభివృద్ధి చేశాను కాబట్టే ధైర్యంగా మీ ముందుకు వచ్చానని, మళ్లి ఆశీర్వదిస్తే జగనన్న నాయకత్వంలో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. పెదకూరపాడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు మాటిచ్చారు. నియోజకవర్గంలో ఐటీ కంపెనీ తెస్తాననంటూ చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ కార్యకర్తలు



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో కళ్యాణ్‌చక్రవర్తి

పెదకూరపాడు : కాశిపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తనయుడు కళ్యాణ్‌చక్రవర్తి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. టీడీపీ నుంచి పైర్ల ఏసు, మంత్రి నాగరాజు తదితరులు ఉన్నారు. వీరికి కళ్యాణ్ చక్రవర్తి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

అన్ని వర్గాల సంక్షేమం..మేనిఫెస్టో లక్ష్యం

- మంత్రి అంబటి సతీమణి విజయలక్ష్మి
- పట్టణంలోని 26 వ వార్డులో ఎన్నికల ప్రచారం



26వ వార్డు ఎన్నికల ప్రచారంలో మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి

సత్తెనపల్లి: రాజకీయాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చేలా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో అద్దం పడుతోందని మంత్రి సతీమణి అంబటి విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో కౌన్సిలర్ శిరిగిరి సీతామహలక్ష్మితో కలిసి మంగళవారం ఆమె ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా అంబటి విజయలక్ష్మి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఒకే ఒక్కడు పేదల వైపు నిలబడితే, కూటమి పార్టీ నేతలు పెత్తందారులకు అండగా నిలిచారని విమర్శించారు. ఐదేళ్లలో సచివాలయం పరిధిలో రూ.18.66 కోట్ల సంక్షేమ, అభివృద్ధి జరిగిందన్నారు. అవినీతి, ఆరోపణలు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే సంక్షేమ పథకాలు జమ చేయటం చారిత్రాత్మకమన్నారు. ఇంటింటికి కరపత్రాలను అందిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లలో ఒకటి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబుకు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ ఇంకో ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి, మహిళా నాయకులు కొణతం స్వాతి, గంగారపు అనూష, వాణిజ్య విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెలుగూరి శరత్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, శిరిగిరి వెంకట్రావు, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడండి

బెల్లంకొండ: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ చెన్నుపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సమస్యలను నివారించేందుకు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీవో భవనం వెంకటరెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, వైస్ ఎంపీపీలు బూదాటి మరియమ్మ, షహనాజ్ బేగం, అధికారులు,ఎంపీటీసీలు సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

నేడు కాపు సామాజిక వర్గ ఆత్మీయ సమావేశాలు

ఎమ్మెల్యే నంబూరు సారథ్యంలో నిర్వహణ

క్రోసూరు: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు బుధవారం బయ్యవరం, ఎర్రబాలెం,నాగవరం, హసనాబాద్, దొడ్లేరు, 88త్యాళ్లూరు గ్రామాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాష్ట్ర కాపు నాయకులు వంగవీటి నరేంద్రలతో సామాజిక వర్గ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు తెలిపారు. కార్యక్రమాల్లో కాపు సామాజిక వర్గ ప్రతినిధులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎన్నికల ప్రచారంలో బెల్లంకొండ ఎంపీపీ



వెంకటాయపాలెంలో ఇంటింటి ప్రచారంలో ఎంపీపీ, నాయకులు

బెల్లంకొండ: పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తోంది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. వెంకటాయపాలెంలో గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో సంక్షేమాన్ని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. , చింతారెడ్డి సాయిరెడ్డి, సర్పంచ్ దేసు మల్లేశ్వరి బ్రహ్మం, ఎంపీటీసీ చిట్టెంశెట్టి శివనాగమణి, సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య, రామకోటి నాయక్, చినతిరుపతయ్య, బోజ్యానాయక్, కర్రి గోపి, నందనమూడి వెంకటేశ్వరరావు, దేసు శ్రీహరి, బోడ్కా నాయక్ పాల్గొన్నారు.

మద్యం సీసాలతో వ్యక్తి

సత్తెనపల్లి: మద్యం సీసాలతో ఉన్న యువకునిపై పట్టణ ఎస్ఐ ఎం.సంధ్య కేసు నమోదు చేశారు. పట్టణంలోని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఎదుట పట్టణ ఏఎస్ఐ పి.సుబ్బారావు, పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో సత్తెనపల్లి మండలం భీమవరానికి చెందిన మల్లెల అనిల్ కుమార్ సంచిలో మద్యం సీసాలు తీసుకొని వెళుతుండగా ఆపి తనిఖీ చేశారు. సంచిలో 10 మద్యం సీసాలు కలిగి ఉండడంతో ఏఎస్ఐ సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

వైఎస్సార్ సీపీలోకి 30 టీడీపీ కుటుంబాలు



బెల్లంకొండ: వన్నాయపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నేత దేగల పుల్లయ్య ఆధ్వర్యంలో 30 టీడీపీ కుటుంబాల ప్రతినిధులు వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సత్తెనపల్లిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



22వ వార్డులో ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ కాకుమాను రవికుమార్, తదితరులు

సత్తెనపల్లి: సత్తెనపల్లి ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ పట్టణ పరిధిలోని 22వ వార్డ్‌లో కౌన్సిలర్ కాకుమాను రవికుమార్ నేతృత్వంలో మంగళవారం ఇంటింటికి ప్రచారాన్ని విస్తృతం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకే వేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించారు. ఐదేళ్లలో వార్డులో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమాన్ని వివరించారు. మేలు జరిగిందని నమ్మితేనే ఓటు వేయమని కోరారు. కార్యక్రమంలో పూర్వ వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అభివృద్ధిని చూడండి..నిజాయితీని గెలిపించండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నంబూరు కుమార్తెలు



క్రోసూరులో ప్రచారంలో తులసిరమా, శ్రీవల్లి

క్రోసూరు: అభివృద్ధిని చూడండి..నిజాయతీని గెలిపించండి.. ఎమ్మెల్యే నంబూరు శంకరరావును మరోసారి గెలిపించండంటూ ఆయన కుమార్తెలు తులసిరమా, శ్రీవల్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యకర్తలతో కలిసి మంగళవారం క్రోసూరులో ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు. చెంచుకాలనీ, బుడగజంగాలకాలనీ, బీసీ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో క్రోసూరు వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టేల శ్రీనివాసరావు, నారు శ్రీనివాసరెడ్డి, షుకుర్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి ..

- మొక్కపాడుకు చెందిన 24 టీడీపీ కుటుంబాలు
- సాదరంగా ఆహ్వానించిన అంబటి, అనిల్ కుమార్ యాదవ్



ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో పార్టీలో చేరిన బయ్యవరం టీడీపీ కార్యకర్తలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

రాజుపాలెం : రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్ సమక్షంలో మొక్కపాడు గ్రామంలో టీడీపీకి చెందిన 24 కుటుంబాల ప్రతినిధులు వైఎస్సార్ సీపీ లోకి చేరారు. గణపవరం పెద్దమస్తాన్‌వలి, చిన్నమస్తాన్‌వలి, లాలూ సాహెబ్, బృగుబండ్ల సైదా, ముప్పాళ్ల బుడా, సిరిపురం హిమాన్షా, గుడిపూడి బాబు, మహబూబ్‌జానీ, భాజీ, ఫణిదం ఇస్మాయేల్, పఠాన్ సన్నేఖాన్, పఠాన మస్తాన్, గణపవరం సుభాని, దుగ్గి మణియ్య, దేవయ్య, పల్లెంపల్లి వెంకట్రావు, మరియబాబు, ఆనంద్, ముత్యాల నాగరాజు, మురికిపూడి సలోమాన్, అశోక్‌లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వీరికి అంబటి, అనిల్ కుమార్ యాదవ్ లో కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, పక్కాల సూరిబాబు, చిట్టా విజయభాస్కరరెడ్డి, అనుపాలెం సర్పంచ్ సానికొమ్ము వెంకటసుబ్బమ్మశ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ బండి కోటినాగిరెడ్డి, మొక్కపాడు మాజీ సర్పంచ్ పశ్యావుల కోటేశ్వరరావు, నరసింహారావు, రాజుపాలెం సర్పంచ్ పులిబండ్ల అశోక్, పాలువాయి ఆదినారాయణ, సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో చేరిక

బయ్యవరం(క్రోసూరు): క్రోసూరు మండలం బయ్యవరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీ గూటికి చేరారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికై కృషి చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారికి సూచించారు.

చేరిన వారిలో కోనంకి శ్రీనివాసరావు, రాజేంద్ర, నాగరాజు, బల్లయ్య, గోపి, లక్ష్మణుడు, నరసింహారావు, చినవీరయ్య,పెద్దశ్రీను, వెంకటాద్రి, వీరాంజనేయులు, నాగశ్రీను, కొండలు, తిరుపతిరావు, ఉల్లంగుల వాసు, విప్పర్ల బాలచంద్రరావు, వరగాని వాసు తదితరులున్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి..

బెల్లంకొండ: కొత్తపాలెం గ్రామానికి చెందిన పి.సుభాని, శ్రీలక్ష్మి, శ్రీనివాస్ తోపాటు పాపాయపాలెం నుంచి ఆళ్ల గంగిరాజు ఎమ్మెల్యే నంబూరు సమక్షంలో చేరారు. ఈమేరకు వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో భారీ చేరికలు

అచ్చంపేట : అచ్చంపేట న్యూ ఎస్సీ కాలనీకి చెందిన 50మందికి పైగా టీడీపీ కార్యకర్తలు , ఆరు ముస్లిమ్ కుటుంబాలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.అలాగే నిండుజర్ల గ్రామానికి చెందిన పలు టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీ బాట పట్టాయి. వీరందరికీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఆమె ఓటు.. గెలుపు రూటు

ఓట్ల పండగ రానే వచ్చింది. ప్రదాన పార్టీలతో పాటు ఇతర అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. రాజకీయ క్షేత్రంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునే వ్యూహాలకు పదును పెడుతున్నారు ముఖ్యంగా మహిళలపైనే వారి దృష్టంతా. కారణం పురుషుల కంటే స్త్రీలే ఓటర్ల జాబితాలో అధికంగా ఉండటం. సత్తెనపల్లి నియోజక ర్గంలో ఇదే పరిస్థితి చోటుచేసుకుంది. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ అతివల ఓట్లే అధికం కావడం జయాపజయాల్లో ఆమెదే కీలకపాత్ర కానుంది.





మహిళలు

- అతివల చేతుల్లో నేతల జయాపజయాలు
- అన్ని మండలాల్లో అతివలదే అగ్రస్థానం
- సత్తెనపల్లి నియోజకవర్గ ఓటర్ల ముఖచిత్రం

నియోజకవర్గ తాజా ఓటర్ల జాబితా

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
సత్తెనపల్లి టౌన్	23,112	24,798	05	47,915
సత్తెనపల్లి రూరల్	30,073	31,619	-	61,692
ముప్పాళ్ళ	17,486	18,285	01	35,772
రాజుపాలెం	20,772	21,707	04	42,483
నకరికల్లు	26,957	27,226	02	54,185
మొత్తం	1,18,400	1,23,635	12	2,42,047

సత్తెనపల్లి: సత్తెనపల్లి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మహిళల ఓట్లే అధికంగా ఉన్నాయి. ఎన్నికల సంగ్రామంలో బరిలో ఉన్న అభ్యర్థులు వనితకు వందనం చేస్తూ తమకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్నారు.

మహిళా ఓటర్లు 1,23, 635

నియోజకవర్గంలో మొత్తం 2,42,047 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు 1,23,635 మంది ఉన్నారు.ఈలెక్కలను గమనిస్తే..ఓటర్ల జాబితాలో వనితలదే సింహభాగమని ప్రస్ఫుటమవుతుంది.

మండలాల వారీ చూస్తే

నియోజకవర్గంలో సత్తెనపల్లి పట్టణం, సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండలాలు ఉన్నాయి.గతంతో పోలిస్తే ఈసారి మహిళా ఓటర్లు గణనీయంగా పెరిగారు. కొత్తగా జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారిగా విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాలో మగువలదే పైచేయిగా నిలిచింది. నియోజకవర్గంలో పురుషుల కంటే 5,235 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉండడంతో విజయావకాశాలు వారి కటాక్షంపైనే ఆధారపడ్డాయి.

ఉద్యోగ విరమణ

అచ్చంపేట : అంగన్‌వాడీ సీడీపీవో పుట్టిగంటి స్వర్ణకుమారి ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం ఆమెను పలువురు సన్మానించారు. సామాన్య అంగన్‌వాడి కార్యకర్తనుంచి సీడీపీవో స్థాయికి ఎదిగిన స్వర్ణ కుమారి కృషిని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో వైద్యులు మధుసూదనరావు అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.